## జోగిపేటలో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

అందోల్, నవంబర్ 6: అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందుతారని రాష్ట్ర నాయకుడు రాహుల్‌కిరణ్, మున్సిఫల్ చైర్మన్ మల్లయ్య అన్నారు. సోమవారం జోగిపేట పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ఓటర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకా లు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వీటితో పాటు ఎన్నికల మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజార్టితో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. స్థానిక పాలనలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ తప్పుదోవా పటిస్తున్నారని వారి మాటలు నమ్మొద్దని ఓటర్లకు హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రాహుల్‌కిరణ్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, నాయకులు

## మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ**

నారాయణఖేడ్, అక్టోబర్ 6 : మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ అన్నారు. ఈ నెల 11న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాదిగ విశ్వరూప మహాసభకు సంబంధించిన కరపత్రాలను సోమవారం నారాయణఖేడ్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి గత జూలై 8న ప్రధాని నరేంద్రమోదీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగలు, మాదిగ ఉపకులాల వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, డివిజన్ ఇన్‌చార్జి మాణిక్‌మాదిగ పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## రాళ్లకత్వలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

జిన్నారం, నవంబర్ 6 : మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశం గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేశ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే ప్రజలందరికీ ప్రస్తుత సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని పథకాలు, అభివృద్ధి సాధ్యమవుతున్నదని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో సోలక్‌పల్లి కో-ఆపరేటివ్ చైర్మన్ గోపాల్ రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కృష్ణగౌడ్, ఆది రామకృష్ణ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాళ్లకత్వలో బీఆర్ఎస్ నవరత్నాల పాంప్లెట్లను పంపిణీ చేస్తున్న నాయకులు

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

## అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్




వట్‌పల్లి : వట్‌పల్లిలో లింగాయత్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ బీబీ పాటిల్

అందోల్/వట్‌పల్లి అక్టోబర్ 6 : సీఎం కేసీఆర్ సారధ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం లింగాయత్‌లకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నదని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి అన్నారు. దీన్ని గుర్తించి మరొక్కసారి మనమందరం బీఆర్ఎస్‌కు అండగా ఉండి కేసీఆర్‌ను సీఎం చేయడంతో పాటు అందోల్ నుంచి క్రాంతికిరణ్ భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉన్నదన్నారు. సోమవారం వట్‌పల్లిలో నిర్వహించిన వీరశైవ లింగాయత్ ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా, నామినేట్ పదవుల్లో లింగాయత్‌లకు సముచిత స్థానం సరైన గౌరవం కల్పించిన పార్టీ కేవలం బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు. ట్యాంక్‌బండ్‌పై బసవేశ్వర విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు బసవభవణ్ ఏర్పాటు కోసం హైదరాబాద్‌లో రూ. కోట్లు విలువచేసే స్థలాన్ని కేటాయించిందన్నారు. అందోల్‌లో వాసి క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని అందుకు లింగాయాత్ సోదరులందరూ తమ.. తమ గ్రామాల్లో క్రాంతికిరణ్‌కు మద్దతుగా ప్రచారం చేపట్టాలన్నారు. అనంతరం ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ సీఎం అయ్యాకే మన బతుకులు మారాయన్నారు. అన్ని గ్రామాలు, మండలాల్లో మనమందరం జోరుగా ప్రచారాలు చేసి ఎమ్మెల్యేగా క్రాంతికిరణ్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుకగా ఇవ్వాలన్నారు.

**నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా**

ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్ మాట్లాడుతూ తనను ఆశీర్వదించండి..నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. మీరంతా తన వెంటుంటే భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని మన అభివృద్ధి ప్రదాత కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారన్నారు. నియోజకవర్గంలోని 9మండలాల నుంచి పెద్ద ఎత్తున్న తరలివచ్చిన లింగాయత్ సోదరులు క్రాంతికిరణ్‌కు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సురేఖ బుద్ధిరెడ్డి, ఎంపీటీసీ ఇందిరరాజేందర్, ఎంపీపీలు కృష్ణవేణి, శైలజ, జడ్పీటీసీలు అపర్ణ, మల్లికార్జున్, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ లింగాగౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, లింగాయత్ సమాజ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు మధుశేఖర్, నాయకులు సిద్ధేశ్వర్, శంకర్, వీరేశం, ప్రభాకర్, శేఖర్, శివకుమార్, సుభాశ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



వట్‌పల్లి : ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను సన్మానిస్తున్న వీరశైవలింగాయత్ సమాజ్ మహిళలు



వట్‌పల్లి: వీరశైవ లింగాయత్ ఆత్మీయసమ్మేళనానికి హాజరైన సమాజం నాయకులు

# కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం పోయింది

- **నియోజక వర్గంలో బీఆర్ఎస్‌లో చేరికల వెల్లువ**
- **కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే బతుకులు ఆగమే**
- **అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**
- **బీఆర్ఎస్‌లో 200 మంది చేరిక**



కాంగ్రెస్ నాయకులకు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

అందోల్/వట్‌పల్లి, నవంబర్ 6: కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం పోయిందని అందుకే బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. మండలంలోని పోతులబోగుడ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం అందోల్ మండలంలోని నేరడిగుంట, కిచ్చన్నపల్లి, కోడేకల్, డాకూర్ టేక్మాల్ మండల్ సాలోజిపేట, అల్లాదుర్గం మండల్ గడిపెద్దపూర్ కాంగ్రెస్ మాజీ సర్పంచ్, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులతో 200మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఅర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి, కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు, ఇంటింటా నల్లా నీల్లతో కష్టలు తీర్చిన కేసీఆర్‌కు ఎల్లవేళలా అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజలు కష్టసుఖలు తెలుకొని ఆపదలో ఆదుకుంటున్న బీఆర్ఎస్‌ని ఎదుర్కొనే దమ్ము ప్రతి పక్ష పార్టీలకు లేదన్నారు. వర్షం పడితే ఉసిల్లు వచ్చినట్టు ఎలక్షన్ సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు విందులకు, చావులకు హాజరువుతున్నారన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ చేసిన మెలును గుర్తుంచుకొనే పార్టీలోకి వలసలుగా వస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌తో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కష్టాలు కొనితెచ్చుకున్న వాళ్లం అవుతమని గ్రహించే బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కాంగ్రెసొల్లు చెప్పే కల్లబొల్లి మాటలు ప్రజలు వినే పరిస్థితుల్లో లేరని తెల్చి చెప్పారు. మళ్లీ బీఆర్ఎస్ జెండా అందోల్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్‌లో దొరకని హోదా, గౌరవం, మర్యాద బీఆర్ఎస్‌లో దొరుకుంతుందని ఎమ్మెల్యే నాయకులకు వివరించారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.